

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 12, ఆగస్టు 2025 పేజీలు - 8


## అధికారుల పర్యవేక్షణ లోపంతో

# నిర్వీర్యం అవుతున్న ప్రాథమిక సహకార కేంద్రాలు

**–పెంచికల్‌దిన్నె పిఏసిఎస్ ప్రక్షాళన ఎప్పుడు...?**

**– అవినీతిమయంగా ప్రాథమిక సహకార సంఘాలు**

**– పెంచికల్‌దిన్నెలో బయటపడుతున్న అక్రమాలు**

**– సొసైటీలో లక్షల గోల్‌మాల్‌పై చర్యలేవి..?**

**– విచారణ పేరుతో కాలయాపన చేస్తున్న సహకార శాఖ**

**– కలెక్టర్ దృష్టి పెట్టాలని రైతుల విన్నపం**




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని పెంచికల్‌దిన్నె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అబాసు పాలవుతోంది. ప్రాథమిక సహకార సంఘాలు ( పిఏసిఎస్‌లు) అవినీతీ, అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. రైతులకు చేయూతనివ్వాల్సిన పిఏసిఎస్‌లు వారినే దోచుకుంటున్నాయి. గతంలో ఉన్నతాధికారులు సకాలంలో చర్యలు తీసుకకపోవడంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్లు, తరుగు పేరుతో బ్యాంకు సీఈవో భారీగానే దండుకున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనికి బ్యాంకు చైర్మన్ సంపూర్ణ సహకారంతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. పిఏసిఎస్‌లో ఇటీవల భారీ అవినీతి వెలుగుచూసింది. పిఏసిఎస్‌లో చైర్మన్‌తో పాటు సీఈవోపై ఆరోపణలు వచ్చాయి. చెప్పుకుంటూ పోతే సొసైటీల్లో ఇదే పరిస్థితి ఉందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వలన సొసైటీ ప్రతిష్ట మంట కలిసిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని బ్యాంకు లావాదేవీలపై విచారణ జరిపి చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సీఈవోపై కూడా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

***పెంచికల్‌దిన్నె పిఏసిఎస్‌లో ఇంటి పెద్దలే దొంగలు***

పిఏసిఎస్‌లో ఎరువుల విక్రయాల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆడిట్ సమయంలో ఈలోపాలు వెలుగు చేశాయి. అసిస్టెంట్ రిజిస్ట్రార్ నివేదిక మేరకు సొసైటీ అ ధికారులకు జిల్లా సహకారశాఖ అధికారి ( డిసివో) మే 28న షోకాజ్ నోటీస్ జారీచేశారు. తనిఖీల్లో 72 బస్తాల యూరియా, గ్రోమోర్‌రకం ఎరువు 88 బస్తాలు తక్కువగా ఉన్నట్లు తెలిసింది. వీటి విలువ రూ. 1,31,792గా గుర్తించారు. ఈ విషయమై జిల్లా సహకార అధికారి ఇచ్చిన షోకాజ్ నోటీస్‌కు పిఏసిఎస్ సీఈవో జి.వెంకన్న జూన్ 24న వివరణ ఇస్తూ రాసిన లేఖలో ఆ ఎరువులు సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్ వాడుకున్నట్లు పేర్కొన్నారు. ఎరువులకు సంబంధించి రూ. 1, 31,732లు చెల్లించడానికి చైర్మన్ నెల గడువు కోరినట్లు తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఆ మొత్తం చెల్లించలేదని సీఈవో తెలిపారు. రైతులకు విక్రయించాల్సిన ఎరువులు పెద్ద మొత్తంలో వాడుకుని నోటీస్ ఇచ్చిన చెల్లించపోవడం సహకార సంఘాల్లో అవినీతి అక్రమాలకు తావిస్తోందని పలువురు అంటున్నారు. ఇంటి పెద్దలే దొంగలుగా వ్యవహరిస్తే అసలైన దొంగలను గుర్తించడం ఎలా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బహిరంగంగా మద్యం తాగడం, డిజె ఉపయోగం పై పోలీసు ఫోకస్

### బాధితులకు అండగా ఉంటాం

### జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బహిరంగంగా మద్యం తాగడంపై, డిజెల వినియోగంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజలకు ఇబ్బందికలిగే విధంగా బహిరంగంగా మద్యం తాగినా, డిజెలు ఉపయోగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటిపై పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.



## మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



***నల్గొండ జిల్లా బ్యూరో***

మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను, ఇతర ప్రభుత్వ సంస్థలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. వారి పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను తరచు ప్రత్యేక అధికారులు తనిఖీ చేస్తున్న చేయడమే కాకుండా, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షిస్తూ మండలాల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని ప్రభుత్వ కార్యక్రమాలు, సంస్థలను తనిఖీ చేసినప్పుడే ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుందని, అందువల్ల ఇకపై తప్పనిసరిగా ప్రతి ప్రత్యేక అధికారి రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలతో పాటు, ఇతర సంస్థల ను సందర్శించి ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలు తీరును తప్పనిసరిగా తనిఖీచేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల సందర్శన సందర్భంగా సీజనల్ వ్యాధుల తో పీహెచ్సీలకు వస్తున్న రోగులు, అందిస్తున్న సేవలు, మందుల అందుబాటు వంటి వివరాలను చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పై రూపొందించిన "హర్ ఘర్ తిరంగా హర్ ఘర్ స్వచ్ఛత" గోడపత్రికను ఆవిష్కరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, ఇంచార్జ్ డిఆర్ఓ నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆర్‌డిఓలు రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నల్గొండ జిల్లా బ్యూరో



గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సోమవారం ఉదయం సుమారు 07.30 గంటలకు ఒక గుర్తు తెలియని 45 సం.లు మద్య వయసు గల మగ మనిషి మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారు లోని శ్రీరామ్ ఫైనాన్స్ ముందు గల ఖాళీ స్థలములో చనిపోయి ఉన్నాడు అతని శరీరం పై బూడిద రంగు షర్టు, పెద్ద గళ్ళు కల బూడిద రంగు లుంగీ ధరించి ఉన్నాడు. స్థానికుల సమాచారము మేరకు, అట్టి గుర్తుతెలియని మగ మనిషి గత వారం రోజుల నుండి గూడూరు గ్రామ పరిసరాలలో బిక్షాటన చేస్తూ తిరుగుచుండేవాడని తెలిసినది, చనిపోయిన వ్యక్తిని ఇప్పటివరకు ఎవరు గుర్తించనందున, శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చ్యురి నందు భద్రపరచనైనది. గూడూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి వారి ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి, మృతుకీ గుర్తింపు గురించి, అన్నీ ప్రచార మాధ్యమాల ద్వారా పబ్లిసిటీ చేయడము జరుగుతున్నది. కావున పై వ్యక్తి వివరాలు ఎవరికి అయినా తెలిసినచో మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచారం అందించగలరు. 8712670189, 8712670151.

# ఎమ్మెల్యే రాజన్న స్ఫూర్తితో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి దొడ్డి లక్ష్మమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఘట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్ (రవి) సోమ వారం దొడ్డి లక్ష్మమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తన వంతుగా రూ.5000 రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో చలమల్ల యాదగిరి రెడ్డి, భీమనపల్లి సునీల్, రొయ్య భాస్కర్, దొడ్డి గాలయ్య,రొయ్య యాదయ్య దొడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రజావాణి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని అధికారులు ప్రజావాణి అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిఈఓ అశోక్, సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి, శ్రీనివాస్ నాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## – జాతరలో డిజేల నిర్వాహణకు పూర్తి నిషేధం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 17,18,21 తేదీలలో జరగనున్న ముత్యాలమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముత్యాలమ్మ జాతర నిర్వహించుకోవాలని ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులకు సూచించారు.సోమవారం స్థానిక సిఐ కార్యాలయంలో ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలన్నారు.జాతర నిర్వహించే ఆలయ ప్రాంగణాల వద్ద రాజకీయ, సామాజిక, ఆధ్మాత్మిక సంబంధిత ఫ్లెక్సీలు పెట్టరాదన్నారు. జాతర కావాల్సిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఆయన కమిటీ సభ్యులకు తెలిపారు.

# గ్రీవెన్స్‌డేకు అధికారులు ఉన్న ఫిర్యాదుదారులు లేరు

## – మండల తహసీల్ధార్ బండ కవిత

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల తహసీల్ధార్ కార్యాలయంలో అధికారులు సోమవారం గ్రీవెన్స్ డేను ఏర్పాటు చేయగా అన్ని శాఖల అధికారులు హజరు కావడం జరిగింది.ఫిర్యాదుదారులు ఆర్జీలు పెట్టుకోవడానికి తక్కువ సంఖ్యలో వచ్చారు. సూర్యాపేట జిల్లాలో గరిడేపల్లి మండల పెద్ద మండలం అయిన సమస్యలు లేవా అంటే అధిక సంఖ్యలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌డేను ఎందుకు ఉపయోగించుకోకపోవడం, గ్రీవెన్స్‌డేపై అవగాహన లోపం వలన తెలియకపోవడమే. దీనిపై మండల తహసీల్ధార్‌ను వివరణ కోరగా తహసీల్ధార్ బండా కవిత మాట్లాడుతూ గ్రీవెన్స్‌డేకు ఫిర్యాదుదారులు ఆర్జీలు పెట్టుకోవడానికి అందరూ తమ సమస్యలపై ప్రతి సోమవారం మండల తహల్ధార్ కార్యాలయంలో తమ ఆర్జీలను ఇవ్వాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## – మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని వార్డు ప్రజలకు వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుతరాలకు మంచి వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసవరం ఉందన్నారు.కార్యక్రమంలో వార్డు అధికారి అశోక్, ఆర్‌పి మంజుల, మున్సిపల్ అధికారి విజయ్, వెంకటేశ్వర్లు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నెల 17,18 తేదీలలో హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మ జాతర

## – 21న కనకదుర్గమ్మ జాతర

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రతి సంవత్సరం పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ జాతర జరిపేందుకు ముత్యాలమ్మ జాతర నిర్వాహణ కమిటీ, ముత్యాలమ్మ దేవాలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల పెద్దలు పమావేశ మై ముత్యాలమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం చర్చించడం జరిగింది. కాగా ఈనెల 17న పెద్ద ముత్యాలమ్మజాతర, 18న చిన్న ముత్యాలమ్మ జాతర,21న కనకదుర్గమ్మ జాతరను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే జాతరలో అధిక సంఖ్యలో భక్తులు హజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలోని నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం సోమవారం 71వ రోజు 1వ వార్డు పరిధిలో పాత నేరేడుచర్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలకు తడిపొడి చెత్తపై, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారీ విధానంపై అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే డ్రైడేగా పాటించాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా 5వ వార్డులోని నర్సయ్యగూడెంలో మున్సిపల్ సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు,ఎస్‌హెచ్‌జి సభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చుని జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్ అన్నారు. పట్టణంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరిన మహిళకు రక్తం తక్కువ ఉందని అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం కావాలని నాగుల్‌మీరా జనచైతన్య ట్రస్ట్ సభ్యులైన పార సాయి, పిల్లి శివశంకర్‌లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు శివశంకర్ రక్తదాత అయిన కటారి లిఖిత్‌తో మాట్లాడి రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండు లేదా మూడుసార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తదానం చేసిన లిఖిత్‌ను అభినందించారు.

సూర్య
www.suryaa.com



# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల (మాల్) వద్ద ఏర్పాటు చేసిన చామల ఫీలింగ్స్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, చామల ఫీలింగ్స్ స్టేషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, పెట్రోల్/డీజిల్ బంక్ యజమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు చామల కేశవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, మద్దెల కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,యూత్ కాంగ్రెస్ ఇన్నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, బంక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హెచ్.పి.పెట్రోల్ బంక్ ఆఫీసర్స్, చీఫ్ గెస్ట్ వరంగల్ రీజినల్ చీఫ్ మేనేజర్ రిటైల్ టి.ఎన్ నఫ్సాద్, స్పెషల్ గెస్ట్ నల్గొండ ఏరియా సేల్స్ మేనేజర్ రొమిల్ గుప్తా ప్రారంభోత్సవంలో తదితరులు పాల్గొన్నారు..

# విడిగా బాటిల్లో పెట్రోలు అమ్మరాదు

## పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహిసిల్దార్ మాచన రఘునందన్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : పెట్రోల్ ను విడిగా బాటిల్లలో పట్టడము అని పెట్రోల్ బంక్‌ల్లో బోర్డుకు పెట్టాలని, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన. రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం ఆయన మాల్‌లో మాట్లాడుతూ కొందరు వినియోగదారులకు పెట్రోల్‌ను బాటిళ్లలో పట్టుకు పోవడం పరిపాటిగా మారిందని అన్నారు. ఆయా పెట్రోల్ బంక్ ల్లో సైతం ఎక్కడ కూడా పెట్రోల్‌ను బాటిళ్లలో పట్టము."ప్రభుత్వ నిబంధన ప్రకారం లూస్ సేల్స్ నిషేధం" అని బోర్డులు సైతం లేక పోవడం విడ్డూరం అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పెట్రోల్ ను బాటిళ్లలో పట్టి ఇస్తే..ఒక వేళ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే ఎవరు బాధ్యులు అని రఘునందన్ ప్రశ్నించారు.ఇక మీదట పెట్రోల్ బంక్ ల కు అనుమతి ఇచ్చే సందర్భం లో నే.. "నో లూస్ సేల్స్" అని వినియోగదారులకు కనపడేలా బోర్డు లు పెట్టాలని సూచిస్తామని చెప్పారు.సేల్స్ బాయ్స్ ఇష్టానుసారం పెట్రోల్ ను బాటిళ్లలో పట్టి ఇవ్వడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగేందుకు అవకాశం లేకపోలేదని రఘునందన్ అన్నారు.పెట్రోల్ పేలుడు పదార్థాల కేటగిరీ లోకి వస్తుంది కాబట్టి. దీన్ని అధీకృత డీలర్లు అగ్నిమాపక పరికరాలు ఉన్న పెట్రోల్ బంక్ ల్లో నే నిల్వ చేసి,విక్రయించాలని నిబంధన ఉందని రఘునందన్ వివరించారు.నియమాలను బేఖాతరు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకడే ప్రసక్తే లేదని రఘునందన్ స్పష్టం చేశారు.

# ఈనెల 13 వరకు రైతు బీమా దరఖాస్తుకు గడువు

## మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి, మేజర్‌న్యూస్ : కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 13వ తేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయ అధికారి పి. శ్రావణ కుమారి తెలిపారు. మండలంలో 2025 జూన్ 5వ తేదీ నాటికి పట్టా పాస్ బుక్ పొంది 18 నుంచి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె తెలిపారు. ఇదివరకే రైతు బీమా దరఖాస్తు కార్డు నామిని మార్పులు, చేర్పులు చేసుకోదలచిన వారు సంబంధిత ఏఈఓ ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. రైతు బీమాకు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డ్ లను దరఖాస్తు పత్రాలతో అందజేయాలని తెలిపారు. నూతనంగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు బీమా దరఖాస్తు ఫారంలతో మండల వ్యవసాయ అధికారికి ఆయా రైతు వేదిక లలో అందజేయాలని ఆమె సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.


# క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

## సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్



కోదాడ, మేజర్‌న్యూస్ : క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ అన్నారు. సోమవారం కోదాడ కోర్టులో ఆగస్టు 15న సందర్భంగా న్యాయవాదుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి పని ఒత్తిడి లో ఉంటారని వారికి చెస్,క్యారమ్స్, షటిల్ లాంటి ఆటలు వారికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు.న్యాయవాదులు ఆటలు ద్వారా తమ ఒత్తిడి తగ్గించుకోవాలని,ఆటలు మానసిక, శారీరక దృఢత్వంకు,ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్లలక్ష్మీనారాయణ రెడ్డి, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, గేమ్స్ కార్యదర్శి బండారు రమేష్ బాబు,సీనియర్ న్యాయవాదులు వై. సుధాకర్ రెడ్డి,మేకల వెంకట్రావు, తమ్మినేని హనుమంతరావు,రంజాన్ పాషా,సాధు శరత్ బాబు,సిలివేరు వెంకటేశ్వర్లు,యశ్వంత్, ఈదుల.కృష్ణయ్య,కోడూరు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక హస్పిటల్‌ను ప్రారంభించిన పురపాలక మాజీ చైర్మన్




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ రోడ్డు అపోలో ఫార్మసీ ప్రక్కకు మార్చిన ప్రియాంక హస్పిటల్ ను పురపాలక మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతొ ప్రజలకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ శ్వేత ప్రియాంకను ఆయన అభినందించారు. డాక్టర్ శ్వేత ప్రియాంక మాట్లాడుతూ.. ప్రారంభోత్సవ సందర్భంగా వారం పాటు ఉచిత ఓపి ని చూడటం జరుగుతుందని తెలిపారు. మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా గత 5సం॥ రాలుగా ప్రసూతి వైద్యురాలుగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీదర్ బాబు, సందగల్ల విజయ- సతీష్, భాజపా రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, తెదేపా నియోజక వర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్, సీతారామచంద్ర స్వామి కమిటీ చైర్మన్ బోబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ మండల నాయకులు ఆవుల యేసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది

## - పోలీసుల విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయి



కోదాడ, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం లోకోదాడ నియోజకవర్గంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల కుంభకోణం జరిగిన మాట వాస్తవమేనని, ఆ వ్యవహారంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు విచారణ జరుపుకున్నారని అన్ని విషయాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని దీని వెనక ఎవరు ఉన్న ప్రభుత్వం ఉపయోగించదని అన్నారు. నకిలీ ధ్రువపత్రాలు, తప్పుడు తేదీలతో అడ్డగోలుగా ప్రభుత్వం ధనాన్ని దుర్వినియోగం చేశారు అని అన్నారు. కొంతమంది ముఠాను పోలీసులు గుర్తించి విచారణ చేస్తున్నారు అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కి అనుచరులుగా ఉండే ముఠానే కుంభకోణం చేసింది అని తెలిపారు.

# జీవాలను సీజన్ల వారీగా ప్రభుత్వం మందులు, వ్యాక్సిలు అందించాలి

## ప్రభుత్వ నట్టల నివారణ మందులు వెంటనే పంపిణీ చేయాలి

### జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః జీవాలకు సీజన్ ల వారిగా ప్రభుత్వం మందులు,వ్యాక్సిన్స్ సరఫరా చేసి వృత్తిదారులను ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు లింగయ్య అన్నారు.సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలో మాట్లాడుతూ ,గొల్లకురుమల గొర్రెల పెంపకం వృత్తిని ప్రభుత్వం అన్ని విధాల అదుకొని వృత్తిని రక్షించాలని అన్నారు. గొల్ల కురుమల జీవన ఆధారమైన గొర్రెలను మేత కోసం ప్రభుత్వ గొర్రెలు,మేకలు మేపుకోవడం కోసం ప్రతి సొసైటీకి పది ఎకరల భుమిని ఇవ్వాలని కడెం లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో మహబూబ్ నగర్ మండల కేంద్రంలో మేత కోసం వచ్చిన గొర్రెలు విషపూరితమైన గడ్డితిని అక్కడికక్కడే 150 గొర్రెలు చనిపోవడం జరింగిందని అన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడిన పరిస్థితి ఆకుటుంబానికి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు గొర్రెలకు మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలి, గొర్ర కాపరికి ప్రమాద జీవో కల్పించి గొర్రె కాపరికి ప్రమాద బీమా పథకం క్రింద10 లక్షల రూపాయల ప్రమాద బీమా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గొర్రెలకు ,మేకలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించకపోవడం బాధాకరమైన విషయం అని అనేక చోట్ల పిడుగులు పడి గొర్రెలు, మేకలు చనిపోవడం గొర్రెల కాపరి చనిపోవడం యాక్సిడెంట్‌లో చనిపోతున్న సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామాల్లో సొసైటీలు ఉన్న చోట ఎన్నికలు నిర్వహించాలని సొసైటీలు లేని చోట సొసైటీలు ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండిన కాపరికి నెలకు రూ.5000 వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని, లైఫ్ ఇన్సూరెన్స్, మెడికల్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా లాంటివి వర్తించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం లేదని దాని వల్ల గొర్రెల కాపరులు ప్రైవేటు వైద్యంపై ఆధారపడి వేలాది రూపాయలు నష్టపోతున్నారని ప్రభుత్వానికి ఏ మాత్రం గొర్రెల పెంపకం దారులపై ప్రేమ ఉన్న ప్రభుత్వం నుండి అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కోని సకాలంలో అన్ని రకాల మందులు వ్యాక్సిన్లు అందించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా గొల్ల కురుమల అందరిని కలుపుకొని ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సహకార సంఘాల ఎన్నికల పై ఉత్కంఠ

## 14వ తేదీతో ముగియనున్న పదవీ కాలం

## ఆరునెలలు పొడిగిస్తారా..? ఎన్నికలు నిర్వహిస్తారా..?



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ఎన్నికలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నెల 14తో పాలకవర్గాల గడువు ముగుస్తుంది. ఇంతవరకు ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సంకేతాలు వెలువడలేదు. దీంతో ఎన్నికలు నిర్వహిస్తారా లేక పాలకవర్గ పదవీ కాలాన్ని మరోసారి పొడిగిస్తారా అన్న ఉత్కంఠ నెలకొంది. 2019, ఫిబ్రవరిలో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. అయిదేళ్ల తర్వాత వీటికి ఎన్నికలు నిర్వహించాలి. గడువు ముగిసిన తర్వాత ఆరు నెలల పాటు పదవీకాలం పొడిగించారు. అదికూడా మరో మూడు రోజుల్లో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయంపై ఆసక్తి నెలకొని ఉంది. గడువు పొడిగింపు విషయంలో గతంలో చివరి నిమిషంలో ప్రభుత్వం నిర్ణయం వెలువరించింది. ఆగస్టు 15న సంఘాలు, డీసీసీబీ, డీసీఎంఎస్‌ల ఎదుట జాతీయ జెండాను ఎగురవేయాల్సి ఉంటుంది. ఈ అవకాశం తమకు దక్కుతుందా లేదా అనే దానిపై అధ్యక్షుల్లో ఆసక్తి నెలకొంది.

***నామినేటెడ్ విధానంలో..?***

వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ప్రస్తుతం నామినెటెడ్ విధానంలో పదవులను భర్తీ చేస్తున్నారు. సహకార సంస్థల్లో కూడా ఇదే పద్ధతిని ప్రభుత్వం అనుసరించే యోచన ఉన్నట్లు కొంత ప్రచారం జరుగుతోంది. ఎన్నికల వ్యయాన్నితగ్గించుకోవటంతోపాటు ప్రభుత్వ అనుకూల వర్గాలకు చెందిన వారికి పదవులను కట్టబెట్టుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇది ఎంతవరకు సాధ్యమన్నదాన్నీ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పీఏసీఎస్‌లు నల్లగొండ 42, సూర్యాపేట 45, యాదాద్రి భువనగిరి 20, వీటితోపాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల(డీసీఎంఎస్) పదవీ కాలం ఈ నెల 17తో ముగుస్తుంది. ఉమ్మడి జిల్లాల స్థాయిలో ఇవి కీలక పదవులు. సంఘాలపై తీసుకునే నిర్ణయాన్ని బట్టే వీటి పరిస్థితి ఆధారపడి ఉంటుంది.

# సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 18, 19న పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిబిఆర్ గార్డెన్లో జరుగు పోచంపల్లి మండల పట్టణ, బీబీనగర్ మండల రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పోచంపల్లి మండల పట్టణ కార్యదర్శిలు రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ అన్నారు. సోమవారం పోచంపల్లి కోదండరామిరెడ్డి పెద్దన్న భవనంలో సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేక ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని పిల్లాయపల్లి కాలువ చివరి వరకు నీళ్లు అందించే పనులు నేటి వరకు పూర్తిగా లేదని మూసి కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు రైతులు కూలీలు మృతిదారులు రోగాల బారిన పడుతున్నారని మూసి ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం అయిందని ఇంత పెద్ద మూసి నీటి కాలుష్య ప్రక్షాళన కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ శిక్షణ తరగతులలో మండల సమస్యపై పరిష్కారం కోసం సమగ్రంగా చర్చించి భవిష్యత్ పోరాటాలను నిర్వహించేందుకు రూపుదిద్దుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి నాయకులు చుక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# అత్యధిక చార్జీలు వసూలు చేస్తున్న మిర్యాలగూడ ఆర్టీసీ

## సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ధర్నా









మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : మిర్యాలగూడ డిపో ఆర్టీసీ వారు మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు వెళుతున్న ప్రయాణికుల దగ్గర అక్రమంగా అడ్డగోలు చార్జీలు వసూలు చేయడానికి నిరసిస్తూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నల్గొండ జిల్లా అధ్యక్షులు ధనావత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ఏ ప్రభుత్వాలు చేయనట్టు విధంగా టీజీఎస్ ఆర్టీసీ లో రాష్ట్రవ్యాప్తంగా ఏ చిన్న సందర్భాన్ని సారంగా, పండగ వచ్చినా ఆర్టీసీ చార్జీలను ప్రయాణికులకు అనేక రకాలు ఇబ్బంది పెడుతూ అక్రమంగా చార్జీలు పెంచేస్తూ ఆర్థిక దోపిడీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వాలు మహిళలకు ఉచిత బస్సులను చెప్పి ఈ దారిలో అక్రమంగా డబ్బును పోగు చేసుకోవడం దుర్మార్గమైన చర్యను సేవాలాల్ సేన దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పెంచాలనీ డిమాండ్ చేస్తా ఉన్నాం. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు దస్రునాయక్, బీసీ సంఘం నాయకులు రమేష్,సేవాలాల్ సేన నాయకులు అనిల్ నాయక్, రాందాస్ నాయక్, హరీష్ నాయక్,బాబు నాయక్,చంద్రు నాయక్,దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసిల్దార్ శ్రీనివాస రావుకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్‌ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తొట్ల లింగయ్య, పులుసరి వెంకట ముత్యం, సామ వెంకట్ రెడ్డి, బాణాల నర్సిరెడ్డి, కూసు బాలకృష్ణ,దాసరి రవి, పెద్దింటి వినయ్ రెడ్డి, కూసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన

# రైతులు రైతు బీమాకి దరఖాస్తు చేసుకోవాలి

## - పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహ గౌడ్

## - దరఖాస్తులను స్వీకరించిన ఏఈఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకి దరఖాస్తు చేసుకోవాలనీ పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహ గౌడ్ తెలిపారు.సోమవారం మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో రైతు బీమా దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బీమాకు అర్హత కలిగిన ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రైతు బీమాని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతు బీమాకు 18 సంవత్సరాల వయసు నుండి 59 సంవత్సరాల వయసు వయసు లోపు ఉన్న రైతులు అర్హులనీ దరఖాస్తు చేసుకోవడానికి రైతు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, రైతు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ రైతు బీమా ఫామ్ నింపి రైతు సంతకము చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు. ఈ నెల13 రైతు బీమాకు చివరి తేదీ అని తెలిపారు.

# సూర్య కథనానికి స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే

## - తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు హైస్కూల్‌కి రంగులు స్టేజ్ నిర్మిస్తానని హామీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మౌలిక సదుపాయాల కొరతతో కొట్టుమిట్టాడుతోంది. పాఠశాల భవనానికి రంగు లేమీ లేకపోవడం, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్టేజ్ లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయనీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోమవారం సూర్య దినపత్రికలో “రంగుల్లేని గోడలు స్టేజ్ లేని మునుగోడు హైస్కూల్” దాతల కోసం ఎదురుచూపులు కథనాన్ని ప్రచురితమైంది. వెంటనే స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో తప్పకుండా చేయిస్తానని సూర్య ప్రతినిధికి హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న వాళ్లని ఆదుకుంటూ కోట్ల రూపాయలను సొంత నిధులతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సూర్య దినపత్రిక యాజమాన్యం, మండల ప్రతినిధి, మునుగోడు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం, మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బాల కార్మికులను బడిలో చేర్పించాలి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : బాల కార్మికులను బడిలో చేర్పించాలని సోషల్ మోటివైజర్ బాతరాజు నర్సింహ రాజు అన్నారు. సోమవారం ఆయన వివిధ రాష్ట్ర వలస కార్మికుల పిల్లలను స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కుంట్లగూడెం పద్మానగర్ వీధి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ముజీబ్ అహ్మద్ కలిసి పాఠశాలలో చేర్పించారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేపలమాదారం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపరుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఏఎన్ఎం హైమావతి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, నులిపురుగుల నిర్మూలన ఎలా చేయాలో వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.సుమిత్ర ఉపాధ్యాయులు వెంకటరమణ, రవికుమార్, అనూష,రాజేశ్వరీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా



మవండల వ్యాప్తంగా వివిధ అంగన్‌వాడి , ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటుగా జూనియర్ కళాశాల నందు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రను మింగించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 సంవత్సరాలలోపు పిల్లల్లో నులిపురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లోకి చేరిన ప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిల్చిపోయి రోగాల భారిన పడతారని, ఆకలి మందగిస్తుందన్నారు. పేగులను ఆవాసంగా మార్చుకుని వేల సంఖ్యలో గుడ్లు పెట్టి మల విసర్జన ద్వారా బయటకు వచ్చి మట్టిలో కలిసిపోయిన గుడ్లు తీవ్ర వాతావరణాన్ని సైతం తట్టుకుని ఏళ్ల తరబడి అలాగే ఉంటాయి అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను 02-19 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగించడం జరిగిందని తెలియ జేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, నర్సింగ్ అధికారి నూర్జహాన్‌భేగం, హెచ్ఎం తాతరాజు శ్రీనివాసు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, సూపర్‌వైజర్ చైర్మన్, పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, రాజశేఖర్, ఆశా కార్యకర్త సీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించి, మండల పరిధిలోని,1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ ల్ 400 ఎంజి మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ యందు పాల్గొని మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్, తాసిల్దార్ ధరావత్ లాలు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తీగత, పరిసరాల పరిశుభ్రత, మల విసర్జన వెల్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని,మట్టిలో ఆటలు ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బారినపడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ 400 మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ధరావత్ లాలూనాయక్, మండల అభివృద్ధి అధికారి జానయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఎంఈఓ రవి, సామాజిక అరోగ్య అధికారి అనంతలక్ష్మి, హెడ్ మాస్టర్ కృష్ణప్రసాద్,ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న, హెల్త్ సూపర్వైజర్లు వెంకయ్య, పూలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు వీరమ్మ, వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**నేరేడుచర్ల :** మున్సిపాలిటి పరిధిలో రామాపురం నందు గల ఎంజెటిబిసి బాలుర



గురుకుల పాఠశాల నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, బస్తీదవాఖాన డాక్టర్ సాయిరాం, హెల్త్ సూపర్‌వైజర్ కవిత, పిహెచ్‌సి సిబ్బంది నరసయ్య, ఏఎన్ఎం మమత, ఆశా వర్కర్ విజయరాణి పాల్గొన్నారు.

**నూతనకల్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల



కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలి నిర్వహించి,మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని 1 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులకు ఆల్బెండల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సందీప్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తీ గత పరిశుభ్రత పాటించడంతోపాటు, పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించాలని, కాలకృత్యాలకు వెల్లి వచ్చిన తర్వాత,భోజనం చేసే ముందు సబ్బుతో చేతులను బాగా రుద్ది శుభ్రంగా కడగాలని, మట్టిలో ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బారిన పడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి రాములు నాయక్, సిహెచ్ఓ చరణ్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ వంశీరాజ్, ఎంపీఓ శశికళ, హెచ్ఎస్ చిన్ని, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల



అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బాలుర గురుకుల పాఠశాల, కళాశాల, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగిందని రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులతో నులిపురుగుల నివారణ మాత్రలను వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేయడం ద్వారా పిల్లల్లో ఉన్న నులిపురుగులు నశించి పిల్లలకు రక్తహీనత రాకుండా కాపాడుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటా రని తెలిపారు. ఈరోజు అందుబాటులో లేని బాల, బాలికలు ఎవరైనా ఉన్నట్లయితే వారికి ఈనెల18వ తేదీన రోజున తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాల బాలుర హాస్టల్‌లో వంట గదిని,వండిన ఆహారాన్ని తనిఖీ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ప్రేమలత, హెచ్ఈఓ భిక్య నాయక్, ఎంఎల్‌హెచ్‌పిఎస్ హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, సిస్టర్స్, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల నెమలిపురి నందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయ మనోహరి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో,జూనియర్ కాలేజ్ లోని 1 నుండీ 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండల్ 400 ఎం.జి. మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు, ప్రతి ఒక్కరు వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మల విసర్జన వెల్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శు



భ్రం చేసుకోవాలని, టాయిలెట్, మట్టిలో ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత,తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, హెచ్ఓ ఉపేందర్, సిహెచ్ఓ సుమిత్ర,ఇన్చార్జి ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, యాతాకుల మధుబాబు, మీనా కుమారి, వినోద్ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** జాతీయ నూలి పురుగుల నిర్ములన దినోత్సవ సందర్భంగా స్థానిక



కేజిబివి పాఠశాలలో, టిజిఆర్ఎస్‌లో నూలి పురుగుల నిర్ములన దినోత్సవ కర్యక్రమాన్ని డిఎంహేచ్ఓ డాక్టర్ యశోద, పురపాలక కమీషనర్ పాఠశాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో, కళశాలల్లో 1నుండి 19 సం॥ ల విద్యార్థులకు నూలిపురుగుల నిర్ములన మాత్రలు వే శారు. మండల వైద్యధికారి కాటం రాజు మాట్లాడుతూ వివిధ కారణాల చేత విద్యార్థులు మాత్రలు వేసుకోని వారు. ఈ నేల 18 మాప్ ఆప్ రౌడ్ లో తప్పని సరిగా వేసుకొవలని సూచించారు. మొత్తం 20,186 మంది గాను 91శాతం విద్యార్థులకు మాత్రలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, జయంత్, నరేష్, శివ కుమార్, సౌజన్య, పారిజాత పాల్గోన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### – జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో ఆగష్టు 19 నుండి 22 వరకు జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయలని జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల పక్షాన నిలిచేది ఎర్ర జెండాని ప్రపంచంలో అత్యధిక కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ఉమ్మడి నల్గోండ జిల్లాలో సాగు, త్రాగు నీరు కోసం పలు పోరాటాలు చేసిన ఘనత సిపిఐ కే ఉందన్నారు. మహ సభలలో గత పోరాటలను సమీక్షించుకోని భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పగిళ్ళ మోహన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ నాయకులు బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, రొండి నర్సింహ, అంకులు, అంజయ్య, బిక్షపతి, యాదయ్య, దర్శన్,క్రిష్ణ తదితరులు పాల్గోన్నారు.



సూర్య
www.suryaa.com
12-08-2025 మంగళవారం

### నేర నియంత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది

# అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ జిల్లా బ్యూరో*






నేర నియంత్రణలో బాగంగా మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలనీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోని షీ లీడ్స్ - నల్గొండ బిలీవ్ అనే నినాదంతో నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్‌లలో రిసెప్షన్, రికార్డు వర్క్, సిసిటిఎన్ఎస్, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీలు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీలు మెన్‌తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బందికి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. ఈ సమావేశం ఏఎస్‌పి మౌనిక ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, డబ్ల్యూపిఎస్ సిఐ కరుణాకర్, ఆర్ఐ సంతోష్, సబ్ ఇన్స్‌పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.


# పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

## గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పాడి రైతుల ఆరు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని టిఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం యాదగిరి గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మదర్ మదర్ డెయిరీకి పాలు పోస్తున్న పాడి రైతులకు గత మూడు నెలలుగా ఆరు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఇది దారుణమని అన్నారు. కరువు కాలంలో రైతులు పాడి మీదనే ఎక్కువగా ఆధారపడ్డారని ప్రస్తుత పరిస్థితుల్లో పాడి రైతులకు దానా కొనుక్కోవడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు, భోనగిరి ఉమ్మడి నల్గొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ పార్టీ తరపున లింగాల శ్రీకర్ రెడ్డి చైర్మన్గా ఉన్న సమయంలో ఒక్క బిల్లు మాత్రమే పెండింగ్ ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన తర్వాత ఆరు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. గతంలో వీరు మదర్ డైరీ ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా మదర్ డైరీ కి30 కోట్ల గ్రంటు పాడి రైతులకు నాలుగు రూపాయల కమిషన్ తక్షణమే ఇవ్వాలని అన్నారు. ప్రస్తుత మదర్ డెయిరీ చైర్మన్‌కు పాడి రైతుల సమస్యలు తెలియవని విమర్శించారు. మదర్ డైరీని నష్టాలపాలు చేస్తూ పాడి రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇతర డైరీలకు గ్రాండ్ లు కమిషన్లు ఇస్తున్నారని మదర్ డైరీ కి పాలు పోసే రైతులు చేసుకున్న పాపం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాకు చెందిన పాడి రైతులు రైతులు కారా తెలంగాణ వారు కారా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే పాడి రైతులకు ఆరు పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ నెల 20 లోపు గడువిస్తున్నామని ఈ లోపు పాడి రైతులకు పెండింగ్లో ఉన్న బిల్లును చెల్లించకపోతే ఈ నెల 20వ తేదీన సుమారు 1000 మంది రైతులతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడి ప్రకటించారు. అప్పటికి ప్రభుత్వం మదర్ డైరీ చైర్మన్ దిగిరాకపోతే తమ రాష్ట్ర నేతలతో కలిసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. మదర్ డైరీ కి పాలు పోసే రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ పార్టీ తరఫున పాడి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించారు. ఆయన వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, గడ్డమీది రవీందర్ గౌడ్, మారెడ్డి కొండల్రెడ్డి, అలివేలు రంగారెడ్డి, మాజీ డైరెక్టర్లు దొంతిరి సోమిరెడ్డి, ఒగ్గు బిక్షపతి పాల సంఘం చైర్మన్లు సందిళ్ల భాస్కర్ గౌడ్, పుప్పాల సిద్ధులు సైదాపురం, దడిగే మధు చోల్లేరు, సతీష్ రెడ్డి మంతపురి, వెంకట్ రెడ్డి, యాదగిరి వెల్మజాల, నవీన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ తదితరులు ఉన్నారు.

# రుద్రాభిషేకంలో పాల్గొన్న ఆలయ ఈవో



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సోమవారం అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తులందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని నమక చమకాలతో వేదమంత్రాలతో వైభవంగ స్పటిక రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించడం జరి గింది. ఇందులో కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు, శివాలయం ప్రధాన అర్చకులు, అర్చకులు, సహాయ కార్య నిర్వహణాధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


# ఆల్బెండాజోలు మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

## అదనపు కలెక్టర్ రాంబాబు



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః 1 నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు తప్పకుండ ఆల్బండాజోలు మాత్రలు వేయించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు కోరారు. సోమవారం ఆయన బాలెంల సోషల్ వెల్ఫేర్ స్కూల్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను తినిపించారు. అల్బెన్డజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా పిల్లలలో మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు అన్ని అంగన్‌వాడీ స్కూల్స్‌లో నిర్వహించడం జరుగుతుందని, దగ్గర్‌లోని స్కూల్స్ లో ఆల్బండాజోలు మాత్రలు వేయించాలని ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా 204578 మందికి ఆల్బండాజోలు మాత్రలు వేయనున్నట్లు వివరించారు. ఎవరైనా మాత్రలు వేసుకోవడం తప్పిపోతే అలాంటి వారు ఈనెల 18న మొప్అప్ డే రోజు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ నీలా, ప్రిన్సిపల్ అరుణ, డాక్టర్ స్రవంతి, డాక్టర్ మణిరత్నం, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా... కుటుంబానికి ధీమా



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రైతు బీమా పథకం అన్నదాత కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. ఏడేళ్ల కిందట ప్రారంభమైన పథకంతో అనేక రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరింది. ఆగస్టు మొదటి వారం లోపుగానే నిబంధనల మేరకు అర్హులైన వారి నమోదు, అనర్హుల తొలగింపు తదితర పనులన్నీ పూర్తి కావాలి. ఏటా ఆగస్టు 14 నుంచి మరుసటి సంవత్సరం ఆగస్టు 13 వరకు రైతు బీమా పథకం కాలపరిమితి ఉంటుంది. జులై చివరి వారంలోనే ఈ ప్రక్రియ ప్రారంభించాలి కానీ.. ఈ సంవత్సరం ఆలస్యం కావడంతో బీమా పథకంపై శుక్రవారం వరకు కూడా రైతుల్లో సందిగ్ధం నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అర్హుల నుంచి వెంటనే దరఖాస్తులు స్వీకరించాలని శనివారం వ్యవసాయ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు, మూడు రోజుల్లో దరఖాస్తుల స్వీకరణ, వెంటనే యాప్‌లో వివరాల నమోదు చేపట్టేలా జిల్లా వ్యవసాయ శాఖ కసరత్తు ప్రారంభించింది.

**అర్హులు ఎవరంటే..**

14.08.1966 -14.08.2007 మధ్య కాలంలో జన్మించి, పట్టాదారు పాస్‌పుస్తకం కలిగిన రైతులు అర్హులు. దరఖాస్తు సమయంలో పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత ఏఈవోలకు సమర్పించాలి. ఇప్పటికే నమోదు చేసుకున్న రైతులు ఏవైనా సవరణలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలి.

రైతు మరణిస్తే బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం పథకం లక్ష్యం. బీమాకు అర్హత ఉన్న రైతు సహజ మరణం లేదా ఏ కారణం వల్ల మరణించినా.. వారి కుటుంబానికి పది రోజుల్లో రూ.5 లక్షల బీమా అందజేస్తారు. భారతీయ జీవిత బీమా సంస్థ సహకారంతో అందిస్తున్న ఈ పథకానికి రైతులు చెల్లించే ప్రీమియం సైతం ప్రభుత్వమే చెల్లిస్తోంది.